
18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 1 డిసెంబరు 2024 పేజీలు 8



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా ఒంగోలు నగరంలోని సంత పేటలో శనివారం ముందుగానే పింఛను అందజేసిన మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బిఎన్ విజయకుమార్‌లు



3 లో...

## దేశంలో అత్యధిక పింఛను ఇస్తున్న ఏకైక రాష్ట్రం

## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన బాపట్ల కలెక్టర్

విద్యార్థినుల వసతి సౌకర్యాలపై ఆరా



8 లో...




# కేంద్ర పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలి

కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఎంపి మాగుంట

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీయే సుపరిపాలన: మంత్రి స్వామి

కేంద్ర పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా పర్యవేక్షించాలి: ఛైర్మన్ దినకర్

ఒంగోలులో ప్రతిరోజు తాగునీరు అందించాలి: ఎమ్మెల్యే దామచర్ల

3 లో...

www.kimshospitals.com
KIMS HOSPITALS™ ONGOLE



KIMS HOSPITALS
ONGOLE
Welcomes

డా॥ యం. నిశ్చల్ రెడ్డి
MBBS, MD, DM (Neurology)
Consultant - Neurology



మెదడు, వెన్నుముక మరియు నరముల వైద్య విభాగం
ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు
సోమవారం నుండి శనివారం – ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు

అందించు సేవలు :
- పెరాలసిస్ (పక్షవాతం)
- మూర్ఛ వ్యాధి (ఫిట్స్)
- మతిమరుపు (ఆల్జిమర్)
- తలనొప్పి మరియు మైగ్రెయిన్
- మెడ నొప్పి మరియు వెన్నునొప్పి
- బ్రెయిన్ ట్యూమర్స్
- తిమ్మిర్లు & నరాల బలహీనత
- వెన్నుపూస, డిస్క్ సమస్యలు
- మెదడు వాపు వ్యాధి
- వణుకు / నడక సమస్యలు
- జ్ఞాపకశక్తి, తెలివి తగ్గడం
- మూతి వంకర, మాట కోల్పోవడం
- నిద్రలేమి / మానసిక సమస్యలు
- మెదడులో రక్తం గడ్డకట్టుట
- షుగర్‌తో వచ్చు నరాల వ్యాధులు

యాక్సిడెంట్ / ఎమర్జెన్సీ కేసులు 24గం॥ చూడబడును.
NH-5, మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు.
ఫోన్: 08592-667788, 888 666 7917

శ్రద్ధాంజలి



పేదలపెన్నిధి సుబ్బరామన్నా
మీ వ్యక్తిత్వం ఓ తరగని స్ఫూర్తిశిఖరం...
మీ అంకితభావం సదా అనుసరణీయం..
29వ వర్ధంతి
సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కుటుంబ సభ్యులు
మరియు అభిమానులు

కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు
ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు

తేది : 01-12-2024 ఆదివారం ఉ॥ 10.00 గం॥లకు
ఒంగోలు పి.వి.ఆర్. మున్సిపల్ బాలుర హైస్కూల్ ఆవరణలో
మహనీయులు కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి గారికి స్మృత్యంజలి ఘటిస్తూ...
సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమములు జరుగును.
అందరూ ఆహ్వానితులే...

## తప్పిపోయిన బాలుడి తక్కువ సమయంలో ఆచూకీ లభ్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం ఏడో వార్డుకు చెందిన గంట కార్తీక్ ఐదు సంవత్సరములు తప్పిపోయాడని పిల్లవాడి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు పోలీసులు బాలుని ఆచూకీ కోసం ప్రత్యేక బృంద ంగా ఏర్పడి 16 గంటల్లో బాలుని ఆచూకీ తెలుసుకొని ఫిర్యాది అయిన గంటా రాజ కుమారి తండ్రి పోతురాజు (బాలుడు మేనత్త)కు పోలీసులు అప్పచెప్పారు పిల్ల వాడిని అతి కొద్ది సమయం లోనే తమకు అప్పగించడం పట్ల పిల్లవాడి బంధువులు స్థానికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వసంతరావు కుటుంబంకు ఆర్ధిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పేరలి గ్రామం మల్లెలవారిపాలెంకి చెందిన దాసరి వసంతరావు మరణించారు. పేరలి నరసయ్య తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయ రాజు, మద్దిబోయిన బుల్లియ్య, మేకల విక్టరీయ్య,మిక్కిలి రవి,జోగి సురేష్, దాసరి రత్నరాజు, గొర్రేముచ్చు బాలాకృష్ణ,కాగిత యేషయ్య,షేక్ జానిభాషా, సుభాని,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక కోటి దీపోత్సవం, కర్పూర హారతి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యజలి గ్రామంలో గుండ్రేడ్డి శివ అనురాధ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక దీపోత్సవం, కర్పూర హారతి మహోత్సవం వేడుకలు నిర్వహించారు. యాజలి గ్రామంలోని మూడు దేవాలయాల ప్రాంగణంలో గ్రామస్తుల మధ్య ఘనంగా కోటి దీపాల మహోత్సవ వేడుకలు చేసారు. గుండ్రెడ్డి శివ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలకు విద్యుత్తు దీపాలతో అలంకరణ చేశారు. భక్తులు,స్వాములు 2000 మందికి అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపోత్సవం, కర్పూర హారతి,స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించడం ఆ భగవంతుడు ఇచ్చిన నాకు వరముగా బావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పల సాంబశివరావు ,సురలాల లక్ష్మీనారాయణ, సురేష్,ఉప సర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఒకటవ తేదీనే నూరుశాతం పంపిణీ ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు.కర్లపాలెం ఎంవిరాజుపాలెంలో పెన్షన్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘీయులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్తీక వన సమారాధన ద్వారా గౌడ సంఘీయులు ఐక్యతతో పాటు సమిష్టిగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని టిడిపి నాయకులు అనగాన శివ ప్రసాద్ అన్నారు. శనివారం రేపల్లె ఇసుకపల్లి శివాలయంలో రేపల్లె పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం 70 సంవత్సరములు పైబడిన వారిని ఘనంగా సత్కరించారు. కుటుంబ సభ్యులందరూ పిల్లలతో సహా అన్నసంతర్పణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత కృష్ణా టాకీస్ వద్దగల మాజీ మంత్రి స్వర్గీయ అన గాని భగవంత రావు విగ్రహానికి గౌడ కులస్తులందరూ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ వన సమారాధన కార్యక్రమాలు ఐక్యమత్యాన్ని చాటుతాయని ఈ ఐక్యమత్యం జీవితాంతం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, డి అమర్నాథ్, బి వెంకటనారాయణ, పరి సా వెంకటేశ్వర్రావు, తాత ఏడుకొండలు, గుర్రం మురహరరావు, గుర్రం విజయలక్ష్మి, కేసన రామస్వామి, మృత్యుంజయరావు, నరసింహారావు, కె గోపాలరావు, కేసన రాంబాబు, వై ధర్మతేజ, ఉప్పాల శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏవివి హైస్కూల్లో డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పరిశుభ్రత విద్య కార్యక్రమం ద్వారా వ్యాధులపై పోరాటంలో కమ్యూనిటీలను ఏకం చేయగల ఆరోగ్యకరమైన హ్యాండ్ వాష్ అలవాట్ల ప్రాముఖ్యతపై విద్యార్థులు ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఏ వి వి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై సత్యవతి. డెటాల్ ఇండియా ఏ వి వి ఉన్నత పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి మాట్లాడుతూ అన్ని వ్యాధులను దూరం చేయడానికి పరిశుభ్రత ఒక్కటే మార్గం. పిల్లలు తమ పాఠశాలలో పూర్తి పరిశుభ్రతను నేర్చుకుంటున్నారు. ఎస్ఎఫ్ఐ బృందం మా పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. విద్యార్థులు ఈ మంచి అలవాట్లను వారి కుటుంబం, ఇరుగుపొరుగు వారికి కూడా వ్యాప్తి చేస్తారు. ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్‌ను అర్థవంతం చేస్తుందని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ డెటాల్ ఇండియా బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుభ్రత ప అవగాహన కలిగి ఉన్న విద్యార్థులకు హైజిన్ ప్రిన్స్ అవార్డులు ప్రధానం చేశారు.

## ఏ.బి.ఆర్.విద్యార్థులు ఎయిడ్స్‌డే ర్యాలీ




రేపల్లే, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ పట్ల ప్రజలలో చైతన్యం కల్పించడానికి చేతి పత్రాలను పట్టుకొని విద్యార్థులు ర్యాలీ చేయడం అభినందనీయం అని ఏ.బి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి రవిచంద్ర కుమార్ అన్నారు.శనివారం ప్రపంచ ఎయిడ్స్ డే పురస్కరించుకుని రెడ్ రిబ్బన్ క్లబ్- ఎన్ సి సి - ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియని వారికి కూడా ఆ వ్యాధి తీవ్రతను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని కళాశాల ప్రాంగనం నుంచి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పరిసరప్రాంత ప్రజలను చైతన్య పరచటం అభినందనీయమన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధికి మందులేదు- నివారణ ఒక్కటే మార్గమని స్లొగన్స్ చెప్పి అవగాహన కల్గించారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి కోటేశ్వరరావు, డాక్టర్ ఎం. దాసు , కె బాల గురవయ్య, ఎన్ సీసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చారిత్రాత్మకమైన మరో విద్యుత్ పోరాటం తప్పదు



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలుపై విద్యుత్ డిస్కలా సర్దుబాటుపేరుతో పెంచినా విద్యుత్ బారాలని రద్దుచేయాలిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో విద్యుత్ భారాలు సర్క్యులర్ దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద ప్రజలకు ఆశలు ఉన్నప్పటికీ గతప్రభుత్వం మీద సాకు చెపుతు ట్రూ అప్ చార్జీలు పేరుతో గత నెలలో 7000కోట్ల పైన బారం వేస్తున్నట్లు ప్రకటించారు,ఇప్పుడు డిస్కంలా ప్రతిపాదన పేరుతో విద్యుత్ చార్జీలు విద్యుత్ నియంత్రణ మండలి బోర్డు ఎటువంటి బహిరంగ ప్రజాభిప్రాయ లేకుండా 9వేల కోట్ల రూపాయలు వచ్చే డిసెంబర్ దగ్గర నుండి 2026 నవంబర్ వరకు యూనిట్ కి 92పైసలు చొప్పున ప్రజల దగ్గర నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతించటం అంటే సిగ్గుచెట్టు అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్తు బారాలను వెనకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.ఆశీర్వా దం,కే.రమేష్, జె.ధర్మరాజు ఆగస్టిన్ ప్రజా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గురజాడ, సిరివెన్నెల వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సమాజాభ్యుం కోసం కృషి చేసిన త్యాగమూర్తులలో గురజాడ అప్పారావు ప్రముఖులని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన గురజాడ అప్పారావు 109 వ వర్ధంతి, సిరివెన్నెల సీతారామశాస్త్రి 3వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .గురజాడ కన్యాశుల్కం నాటకం ద్వారా కన్యాశుల్క దురాచారాన్ని రూపుమాపారని అన్నారు. సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని సాధించవచ్చు అనేదానికి కన్యాశుల్కం నాటకం ఒక నిదర్శన మని వివరించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ సిరివెన్నెల సీతారామశాస్త్రి 3 వేలకు పైగా సినిమా పాటలు రచించా రన్నారు. 11 నంది అవార్డులతో 4 ఫీలిం ఫేర్ అవార్డులతో పాటు పద్మశ్రీ పురస్కారంతో కూడా సిరివెన్నెల సత్కరింపబడ్డారని తెలిపారు.ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, తదితరులు గురజాడ సిరివెన్నెల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .

## పెన్షన్లు పంపిణీ చేసిన సర్పంచ్ పీతా



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అధికారులతో కలసి అందజేశారు.ఈ సందర్భంగా పీతా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకొన్నది ఒక్క ఉమ్మడి కూటమి ప్రభుత్వమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టు కొన్న కూటమి ప్రభుత్వం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సీఎం చంద్ర బాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చీరాల శ్రీనివాసరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వారోత్సవాల వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లా రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల నందు సాంఘిక వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా మొదటిరోజున వార్తాపత్రిక డిజైన్, రెండవ రోజు కళా ప్రదర్శన, మూడవ రోజు వకృత్వ పోటీలు, నాల్గవ రోజు జాతీయ ఫుడ్ కార్నివల్, ఐదవ రోజు ప్రశ్నావళి వినోదం(క్విజ్) నిర్వహించి గెలిచినవారికి బహుమతి ప్రదానం జరిగినది. ఆరవ రోజు ట్యాబ్లో కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించి వివిధ రాష్ట్రాల సాంప్రదాయాలను ప్రదర్శించుట. ఏడవరోజు శనివారం సామాజిక సేవా సహాయకులను పాఠశాల సేవా సహాయకులను పిలిచి సన్మానించుట జరిగినది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్. ఐ ఖాదర్ భాషా పాల్గొన్నారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు బయమతి ప్రధానం చేసి వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె. రవీంద్రబాబుగారు, ఆర్. ఐ అనీల్,ఏజి.ఎం అంజయ్య, కో ఆర్డినేటర్ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సిబ్యాచ్ ఇం చార్జ్ గిరిబాబు, ప్రైమరీ ఇంచార్జ్ విజ యలక్ష్మి, సురేఖ, ఏఓ నారాయణ స్వామి తదితరఉపాధ్యాయ బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కేంద్ర పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి





**అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలి**

**కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**

**జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఎంపి మాగుంట**

**సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీయే సుపరిపాలన: మంత్రి స్వామి**

**కేంద్ర పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా పర్యవేక్షించాలి: ఛైర్మన్ లంకా దినకర్**

**ఒంగోలులో ప్రతిరోజు తాగునీరు అందించాలి: ఎమ్మెల్యే దామచర్ల**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) ఏపీ 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అధ్యక్షతన వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితో కలసి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బి.ఎన్.విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, ఎం.పి.పి.లు, జడ్పిటిసిలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుచున్న జాతీయ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన- టిడ్కో గృహాల నిర్మాణం పథకాల కింద పేదలకు గృహాల మంజూరు, అమృత్ 1, అమృత్ 2 పథకాల ద్వారా ప్రజలకు తాగునీటి పథకాలు అమలు, స్వయం సహాయక బృందాలలో 'లాక్ పతి దీదీ' లక్ష్యాలను, గ్రామాలలో నానో యూరియా పిచికారీ చేయడానికి స్వయం సహాయక బృందాలకు సబ్సిడీతో డ్రోన్‌లు మంజూరు, లక్ష్యాల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సమావేశాలలో పాల్గొన్న 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్, శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి.ఎన్. విజయకుమార్, వివిధ ప్రజా ప్రతినిధులు వివిధ అంశాలను ప్రస్తావించడం జరిగింది.

**నిధులను అభివృద్ధికి వినియోగించాలి: ఎంపి మాగుంట**

జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 40 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన నిధులను మండలాలకు, గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం: మంత్రి స్వామి**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జాతీయ రహదారులకు సంబంధించి తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 2014-19లో మంజూరై పెండింగ్‌లో వున్న సుమారు 27 వేల గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేపట్టిన తాగునీటి పథకాలు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టేలా చర్చించడం జరిగిందన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు.


**క్షేత్రస్థాయిలో అమలు: ఛైర్మన్ లంకా దినకర్**

20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేసి ప్రజలకు అవసరమైన తాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పీఎం గ్రామీణ సడక్ యోజన కింద చేపట్టిన రహదారులను వెంటనే పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒంగోలు నగరానికి పశ్చిమ వైపు బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. స్వయం సహాయక బృందాలలో 'లాక్ పతి దీదీ' లక్ష్యాలను అందుకోవడం శుభపరిణామం, ఇంకా మరింత మందిని లాక్ పతి దీదీలుగా మార్చి పేదరికాన్ని తగ్గించాలని చెప్పడం జరిగింది, రాబోయే సంవత్సరానికి కనీసం 2.50 లక్షల మంది ప్రకాశం జిల్లాలో మందిని లాక్ పతి దీదీలుగా తయారు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

**నగరానికి నీరిందిచేలా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ ఒంగోలు నగరానికి పశ్చిమ వైపు బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వుందని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలన్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన పనులు పూర్తి చేసినట్లయితే ఒంగోలు నగరానికి ప్రతి రోజు తాగునీరు ఇవ్వవచ్చని అన్నారు.





**అమృత పథకంలోకి చేర్చాలి: ఎమ్మెల్యే బీఎన్**

సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ పెర్నిమిట్ట వద్ద గల చెరువును అమృత్ పథకంలో చేర్చాలని, అలాగే గుండ్లకమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సంబంధించి రెండు మోటార్లు పనిచేయడం లేదని, కొత్త మోటార్లు ఏర్పాటు చేయాలన్నారు.

**మగ్గంపల్లి వద్ద లైట్లు వేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర**

కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్ 565 జాతీయ రహదారి లో మగ్గంపల్లి వద్ద లైట్స్ పనిచేయడం లేదని, ప్రమాదాలు జరుగుచున్నవని, లైట్లు వేయాలని కోరారు. అలాగే తాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాల్సిన అవసరం ఉందన్నారు.

**బైపాస్ నిర్మాణం చేపట్టాలి: ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు పట్టణానికి సంబంధించి బై పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వుందని కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, సి.పి.ఓ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యధిక పింఛను ఇస్తున్న ఏకైక రాష్ట్రం

**జనవరి నుంచి నూతన పింఛన్లు అందిస్తాం: మంత్రి డాక్టర్ స్వామి**




కొండేపి, మేజర్‌న్యూస్: దేశంలో అత్యధిక ఫించన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మండలం నెన్నూరుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్ అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో మూడు వేలు ఉన్న పింఛను రూ.4 వేలకు పెంచారని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నెన్నూరుపాడులో శనివారం పెన్షన్ పంపిణీ నిర్వహించడం జరిగిందన్నారు. లబ్దిదారులు రెండు నెలలు తీసుకోకపోయినా తర్వాత నెలలో 3 నెలల ఫించన్ ఒకేసారి తీసుకునేలా వెసులుబాటు కల్పించామన్నారు. గత ప్రభుత్వం సకాలంలో ఫించన్లు ఇవ్వకుండా వృద్ధులను జగన్ బ్యాంకుల చుట్టూ తిప్ప నానా ఇబ్బందులకు గురిచేశారన్నారు. మేము సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్లు లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి అందిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ త్వరలో నివేశన స్థలాలు ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నూతన పింఛన్లు జనవరి నుంచి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మేము పింఛన్లు తొలగించామని జగన్, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా త్వరలో అర్హులందరికీ స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యం అన్నారు. నెన్నూరుపాడులో 2014-19లో వేసిన సిసి రోడ్లుతప్ప అబివృద్ధి జరగలేదని చెప్పారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు తిప్పరెడ్డి కృష్ణారెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రకాశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**జిల్లా అభివృద్ధి అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తా**

**ప్రకాశం ప్రగతి సాధించేలా ప్రత్యేక కృషి చేస్తా : ఛైర్మన్ లంకా దినకర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా అభివృద్ధికి అవసరమైన అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి జిల్లా అన్నివిధాల ముందడుగు వేసేలా చర్యలు తీసుకుంటానని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ చెప్పారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన 20 సూత్రాల అమలు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను మీడియాకు తెలియజేశారు. సమావేశంలో చర్చించిన అంశాలపై మూడు నెలల తరువాత మరోమారు సమీక్షించి పురోగతిని పరిశీలిస్తానన్నారు. సమాజంలోని అట్టడుగువర్గాల వారు కూడా అభివృద్ధి సాధించేలా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్స్ విడుదల చేసి అభివృద్ధిని వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే రెండుసార్లు సమీక్షించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 'లఖతి దీదీ' పథకం విజయవంతంగా అమలవుతోందని, మరింత మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దినకర్ సూచించారు. గతంలో చేపట్టిన పనులలో నాణ్యతాలోపానికి బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'పి.ఎం. ఆవాస్ యోజన' పథకం క్రింద 2019-24 మధ్య చేపట్టిన పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆయన చెప్పారు. ఒంగోలు పట్టణంలో పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేసేందుకు అదనపు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కనిగిరి నిమ్స్, దొనకొండ ఇండస్ట్రియల్ ఏరియా, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. వీటి పైనా అధికారులతో చర్చించినట్లు ఆయన చెప్పారు.

## శ్రీ బగలాముఖి అమ్మవారి దేవస్థానం 70వ అమావాస్యవామ దివ్య కార్యక్రమం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కార్తీకమాసము అమావాస్య సందర్భంగా శ్రీ అమ్మవారి దేవస్థానంలో 70వ అమావాస్యవామ దివ్య కార్యక్రమాలు వైభవముగా జరిగింది. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ కుటుంబ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ. మల్లికార్జున దంపతులు, ఇన్కమ్ టాక్స్ కమిషనర్ దేశ్వాల్ సింగ్ పాల్గొన్నారు. అనేక రాష్ట్రాల నుండి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా విచ్చేశారు. అతిథులకు బాపట్ల ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జై సూర్య ప్రకాశరావు స్వాగతం పలికారు కోర్టు ప్రోటోకాల్ ప్రకారం బాపట్ల సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ రాజు విచ్చేశారు వచ్చిన భక్తులందరికీ కూడా భోజనంతో సమానమైన ఐదు రకాల ప్రసాదాలను దాతల సౌజన్యంతో ఏర్పాటు చేయడమైందని దేవాలయ కార్యనిర్వహణాధికారి కే నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## శ్రీమల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో రుద్ర హెూమం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శివారు గ్రామమైన అద్దేపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి(మద్దుల వారి గుడి)వారి దేవస్థానంలో శనివారం కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్ర హెూమం,11 రుద్రాభిషేకాలుఅత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. హెూమ పూజలో మద్దుల రాంప్రకాష్- కాత్యాయని, అమరా వెంకట శివబ్రహ్మం- లక్ష్మీ దుర్గాంబ లు పాల్గొని పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమా లను బ్రహ్మశ్రీ కౌతా రాజేష్ శర్మ,పాతూరి కాంతారామ శర్మ, దండిభోట్ల రాజేంద్రప్రసాద్ శర్మలు జరిపిం చారు.ఈ కార్యక్రమంలో మద్దుల వారి వంశస్థులు, పలువురు ఆర్యవైశ్యులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే పింఛన్లు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం, స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం ఒక్కరోజు ముందుగానే పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు, సచివాలయ సిబ్బందితో కలసి పింఛను మొత్తాన్ని అర్హులకు ఇంటింటికి వెళ్లి అందచేయటమైనది. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానేట్ మాట్లాడుతూ విజనరీ చంద్ర బాబు ఆశయం, నరేంద్ర వర్మ లక్ష్యం ఒకటవ తేదీ ఆదివారం కావున ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ఉన్న దృశ్య ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేయాలని ఆదేశాలతో శనివారం 30వ తారీకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# అవ్వ, తాతలకు పింఛన్ అందించిన ఎమ్మెల్యే



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనుకున్న సమయానికి ముందే అవ్వ తాతలకు పింఛన్ లు అందించేందుకురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చుండూరు మండలం చండూరు,అమర్తలూరు మండలం పెదపూడి గ్రామాలలో 6 వ నెల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారంఆనంద బాబు పాల్గొని పింఛన్లను అందించారు.ఈ సందర్భంగా ఆయన ఆనంద్ బాబు మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్,వితంతు పెన్షన్లు వికలాంగులు కు పెంచిన పెన్షన్ అందిస్తుంటే వాళ్లు చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రం దోపిడికి గురైందని,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు.గత ఐదు సంవత్సరాలలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని, రూ 1400 ల కోట్లతో గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా మొదలుపెట్టటం జరుగుతున్నందున్నారు.రూ 10 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని నిట్ట నిలువున ముంచింది జగన్మోహన్ రెడ్డిఅన్నారు.ఆ నష్టాన్ని సరి చేస్తూనే రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిం చాలని ఆనందబాబు కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## గంగమ్మ గౌరమ్మ నిమజ్జనానికి ఎమ్మెల్యే ముత్తుములకు ఆహ్వానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం నాడు నిర్వహించనున్న గంగమ్మ గౌరమ్మ నిమజ్జన కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా భక్తుల చేత ప్రతిరోజు గంగమ్మ గౌరమ్మలకు పూజలు జరిగాయి. ఆదివారం నాడు పాలిపాడ్యమి సందర్భంగా ఉదయం 10 గంటలకు వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి కుమ్మరాంకట్ట వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడి నుండి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానము సమీపంలో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసి ,తదుపరి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందు మధ్యాహ్నం 12 గంటలకు కార్తిక వనభోజనాలు నిర్వహించబడును .కావున యాదవ బంధు మిత్రులందరూ కుటుంబ సమేతంగా ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చల్లా బాల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, ఓబిలిబోయిన వెంకటయ్య, దారం గురువయ్య, చల్లా రమేష్, బాల గురువయ్య వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ డాక్టర్ ఏం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులకు కలెక్టర్ శుభవార్త



బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు హాజరయ్యే దివ్యాంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీ పీరియడ్‌గా పరిగణిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సదరు ఉత్తర్వులను అమలు చేయాలని ఆయన ఆదేశించారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని డిసెంబర్ 5వ తేదీన స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వేడుకలు ప్రతి జిల్లాలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో భాగంగా డిసెంబర్ రెండో తేదీన ప్రకాశం జిల్లా ఒంగోలులోని డి ఆర్ ఆర్ ఎం ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఆ పోటీలకు హాజరయ్యే బాపట్ల జిల్లాలోని దివ్యాంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీ పిరియడ్ గా పరిగణించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు వీలు కల్పించాలన్నారు. బాపట్ల కలెక్టరేట్ లో నిర్వహించే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవానికి దివ్యాంగులు హాజరుకావాలని ఆయన కోరారు.

## సీఎం చంద్రబాబును కలిసిన డాక్టర్ గౌతమ్ నాగిరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని అమరావతి నందలి సీఎం క్యాంపు కార్యాలయం నందు డాక్టర్ కందుల గౌతమ్ నాగి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులను, ఎమ్మెల్యేలను, ముఖ్య నాయకులను కూడా గౌతమ్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి కార్యదక్షత, సమయ స్ఫూర్తి, పట్టుదల నేటి యువ తరం అలవర్చుకోవాలని, అలుపెరగని పోరాట యోధుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గౌతమ్ రెడ్డి అన్నారు. ఏపీలో 'ఏ ' అంటే అమరావతి అని, 'పి' అంటే పోలవరం అని చంద్రబాబు నిరంతరం రాజధాని నిర్మాణం కోసం దేశ విదేశీ ప్రతినిధులతో చర్చిస్తూ, ప్రభత్వ పరిపాలనా యంత్రాగాన్ని పరుగులు పెట్టిస్తూ, ఒకపక్క సంక్షేమ రంగంలో సమతుల్యత పాటిస్తూ, ఇరిగేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, పరిశ్రములు, విద్య, వైద్య పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు దార్శనికత మన కొత్త రాష్ట్రానికి ఎంతో అవసరమని గౌతమ్ రెడ్డి తెలియజేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం: గొట్టిపాటి హర్షవర్ధన్

బల్లికురవ, మేజర్‌న్యూస్: టీడీపీలో కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని గొర్రెపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త శ్రీను శుక్రవారం రాత్రి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. వెంటనే అతనిని చిలకలూరిపేటలో ఉన్న వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ హాస్పిటల్ కు వెళ్లి శ్రీను ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అవసరమైతే ఆ ఏర్పాట్లు చూడాలని అన్ని తాను చూసుకుంటానని హర్షవర్ధన్ వైద్యులకు సూచించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా ర్యాలీ




బాపట్ల, మేజర్‌న్యూస్: వరల్డ్ ఎయిడ్స్ డే -2024 పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల ప్రకారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణా, నియంత్రణ విభాగము వారి ఆధ్వర్యంలో పట్టణములో మునిసిపల్ నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు కాండిల్ క్రొవ్వలైట్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కాండిలైట్ ర్యాలీ హెచ్ఐవి /ఎయిడ్స్ తో మరణించిన వారికి సంఘీభావంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ జే.వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి విజయమ్మ, మునిసిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి ,జిల్లా ఏపీ శాక్స్ క్లస్టర్ మేనేజర్ జాని భాష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసీటీసీ కౌన్సిలర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, జిల్లాలోని టి ఐ ఎన్జీఓస్ పనిచేస్తున్న అవుట్ రిచ్ వర్కర్స్, పీర్ ఎడ్యుకేటర్స్, హై రిస్క్ గ్రూప్ వారు పాల్గొనడం జరిగింది.వరల్డ్ ఎయిడ్స్ డే -24 ముఖ్య ఉద్దేశ్యం హక్కుల మార్గాన్ని అనుసరించండి, నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదం ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు.

## పెన్షన్ల పంపిణీలో ఎరిక్షన్ బాబు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: హరిజన గిరిజన బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ జీవనం గడిచేలా ప్రభుత్వం పెన్షన్లను గత ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు ఇంటింటికి తిరిగి అందజేయడం జరుగుతుందని ఎరిక్షన్ అన్నారు. మండలంలోని కొత్త ముడివేముల గ్రామంలో ఎరిక్షన్ బాబు మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పెన్షన్ల కార్యక్రమంలో ఎంపీడీవో రాజకుమార్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మేకల వలరాజ్ యాదవ్, మాజీ పార్టీ మండల కన్వీనర్ మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేవినేని చలమయ్య, ఆళ్ల నాసర రెడ్డి, గొట్టిముక్కుల ప్రసాదు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సబ్ జైలులో ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ గిద్దలూరులోని సబ్ జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉచిత న్యాయసహాయం పొందటానికి గల అర్హతలను విచారణలో ఉన్న ఖైదీలకు వివరించారు. ప్రైవేటుగా న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందిస్తామన్నారు. లాయర్‌ను పెట్టుకుని త్వరతగతిన తమ కేసులను విచారించుకోవలసినదిగా విచారణ ఖైదీలకు తెలియజేశారు. బెయిల్ కోసం అర్జీలను పెట్టుకోవచ్చని, సంబంధిత కోర్టు వారికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ యూ. లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూ ధనరావు, సబ్ జైల్ సిబ్బంది, విచారణ ఖైదీలు ఉన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ముత్తుముల కృష్ణకిషోర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని షరాఫ్ వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన కృష్ణ కిషోర్‌ని ఆలయ కమిటీ సభ్యులు శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఏర్పాటుకు స్థలపరిశీలన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో నూతన గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయటానికి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి స్థలాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ తాళ్లూరులో గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో గ్రంధాలయం నిర్వహిస్తున్నారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం గ్రంధాలయం ఏర్పాటు చేయలేదని ఆమె అన్నారు. త్వరలో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రంథ పాలకురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, చిన్న దోర్నాల నందు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత ఇంటూరి రంగారావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత, ప్రముఖ మాయజాల మాంత్రికుడు కాటూరి నాగేశ్వరావుతో విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, విజ్ఞాన మాయాజాలంతో విద్యార్థులలో మూఢ నమ్మకాలను తొలగించడం జరిగింది. ప్రతి విద్యార్థికి చదువే ఒక ఆయుధం అని మంచిగా చదివిన వాళ్ళు ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, ఎస్.ఎం.సి చైర్మన్ సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ముక్కు నర్సారెడ్డి, రత్నమ్మ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా వారి తల్లిదండ్రులు ముక్కు నరసారెడ్డి, రత్నమ్మ శనివారం పొదిలి గ్రామం లోని కొండపై వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం స్వామివారికి కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని నరసింహస్వామిని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సతీమణి రజిని దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# పేదలందరికీ నివేశన స్థలాలు ఇవ్వాలి: జె.బి.శ్రీధర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, గ్రామాలలోని పేదలకు మూడు సెంట్లు, పట్టణాలలోని పేదలకు రెండు సెంట్లు చొప్పున ఇంటినివేశ స్థలాలు ఇచ్చి, పక్కా ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని,అలాగే గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు చూపాలనే డిమాండ్స్ మీద,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితుల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామూహిక అర్జీల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణానికి చెందిన మూడవ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ 70 మంది ఇంటినివేశ స్థల దరఖాస్తులను పూర్తి చేశారు. సిపిఐ ఇచ్చిన పిలుపుకు పట్టణ ప్రజలు భారీగా స్పందించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి కే యం యు) జిల్లా కార్యదర్శి జల్లి భాగ్య శ్రీధర్.సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడి




బత్తుల అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటినివేశ స్థలాలు ఇవ్వాలని,ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలాలు చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇంటి స్థలాలు దక్కేంతవరకు సిపిఐ పార్టీ అండగా ఉండి పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సిపిఐ సిపిఐ పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, మహిళ సమైక్య జిల్లా కన్వీనర్ రత్నకుమారి, సిపిఐ పార్టీ నాయకులు ఆట్ల పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

రేపల్లే మేజర్ న్యూస్: రేపల్లె తీర ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉచిత వైద్య సేవలు, శిబిరాలు అందిస్తున్న రేపల్లె రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు .శనివారం రేపల్లె రూరల్ రోటరీ క్లబ్, శంకర కంటి వైద్యశాల పెదకాకాని గుంటూరు వారి జిల్లా అందత్వా నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పూడి రోడ్ లోని వీరవల్లి కోటయ్య కళ్యాణ మండపము నందు 21వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని శివప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ పట్ల ప్రతి ఒక్కరు ప్రేమను రాగం కలిగి సోదర భావంతో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేదల పట్ల దయను చూపించాలని కోరారు. ఈ సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి వైద్యులను రోటరీ క్లబ్ రేపల్లె రూరల్ ప్రతినిధులు,



తెలుగుదేశం పార్టీ నాయకులు శివప్రసాద్, దేవగిరి రవిశంకర్, తాత ఏడుకొండలు, ధర్మ తేజ, మురళీధర్ రావు, సాయికుమార్, తదితరులు సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన శిబిరంలో రోటరీ క్లబ్ రూరల్ ప్రతినిధులు మోహన్ లాల్ సక్సేన, జి బాపారావు, క్లబ్ అధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, కోశాధికారి సాయేశ్వరరావు, యార్లగడ్డ బుచ్చిరావు, రోటరీ క్లబ్ సభ్యులు, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థి ప్రతిభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా నైరా వ్యవసాయ కళాశాలలో ఇటీవల జరిగిన వ్యవసాయ అంతర కళాశాలల క్రీడా పోటీల్లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మునయ్య షాట్ పుట్ విభాగంలో రాణించి అత్య ంత ప్రతిభ కనబరచి మొదటిస్థానం సాధించారు. ఈసం దర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఎస్.పి.కె.వి.మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా విద్యార్థి మునయ్య అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కెబిఆర్



విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, డీన్స్ డాక్టర్ పి.రఘుపతి, డాక్టర్ పి.వీరన్న గౌడ్, సిబ్బంది మునయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నైరా వ్యవసాయ కళాశాల డీన్, సిబ్బంది, పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆదివారం విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ పిలుపు మేరకు గిద్దలూరు పట్టణము విఠా సుబ్బరత్నం కళ్యాణ మండపం జరుపు తలపెట్టిన హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. అన్ని హిందూ సంఘాలు,హిందూ బంధువులు అందరూ, భారీ ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను. ఈ సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభము అవును, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం



హిందువుల మీద జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, ప్రత్యేకంగా సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, హిందూ దేవాలయాలలో అన్యమతస్తుల ఉద్యోగుల తొలగించాలని, హిందూ ఐక్యతను చాటి చెప్పాలన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెడ్ రిబ్బన్ క్లబ్ వారి ఎయిడ్స్ వ్యాధి అవగాహన ఆక్టివిటీస్ శనివారంతో ముగిశాయి. విద్యార్థులకు మూడు రోజులపాటు వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా సోకుతుందని, దాని నివారణ మార్గాలు మరియు నేటి సమాజంలో యువత ఎయిడ్స్ వ్యాధి వలన కలిగే నష్టాలు తెలుసుకోవాలని తెలిపారు. తదనంతరం విద్యార్థులు ప్లకార్డ్స్ చేత పట్టుకొని ఎయిడ్స్ వ్యాధి అవగాహన స్లొగన్స్ పలుకుతూ దోర్నాల నటరాజ్ సెంటర్‌లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ



ంలో విద్యార్థులు స్లొగన్స్ ఉచ్చరిస్తూ సమాజంలో చైతన్య స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు, ఎన్. జయసింహ, జీ.రమేష్ ,అతిథి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాన్ని సందర్శించిన ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామాన్ని సందర్శించిన ఎస్సై కె.మాధవరావు ఈ సందర్భంగా గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి తెలియజేయాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసనాబాద్‌లో అధికారులతో కలసి టీడీపీ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి యలకపాటి చెంచయ్య శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. ఇళ్లకి పింఛన్ దారులతో ఆప్యాయంగా పలకరించి నగదును వారికి అందచేశారు.

## వర్షం కారణంగా వరి రైతులకు సూచనలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కురుస్తున వర్షాల నేపథ్యంలో వరి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్ వెంకటేశ్వరరావు శనివారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా డిసెంబరు రెండో తారీకు వరకు వర్షాలు ఉన్నందున వరి కోతలు జరపరాదని ఆయన కోరారు

## భిక్షదాతలు అభినందనీయులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రహదారిలోని అయ్యప్పపీఠం నందు అయ్యప్పస్వామి, శివస్వామి, గోవిందస్వామి, ఆంజనేయస్వామి, భవానీమాత మాలధారణ స్వాములకు శనివారం కనదం వెంకటప్రసాద్ నాగశ్రీ దంపతులు కుమారుడు, కుమార్తె సాయి, పూజిత మాలధారణ స్వాములకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షదాతల కుటుంబ సభ్యులు మన్నేపల్లి వెంకట లక్ష్మమ్మ పూజితలను దీక్షాస్వాములు పీఠం పట్టువస్త్రాలతో సత్కరించి మాలధారణ స్వాములకు భోజనవితరణ నిర్వహించిన బిక్షదాతలు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్

ముండ్లమూరు మేజర్‌న్యూస్. మండలం లోని పలు పోలింగ్ బూత్‌లను డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. మండలం లోని 12 బూత్ లను ఆయన పరిశీలించారు. ఈ నెల 8న సాగు నీటి సంఘాలు ఎన్నికలు జరుగుచుండగా అందులో భాగంగా పోలింగ్ బూత్ లను డిప్యూటీ తహసీల్దార్ పరిశీలించారు. 17 సాగు నీటి సంఘాలు కు ఎన్నికలు జరగనుండగా ఆ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ

బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని చీరాల మండలంలో శనివారం స్థానిక శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యం లో బుర్ర వారిపాలెం, తోట వారి పాలెం నందు ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ పింఛను ్లగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పింఛను పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశార న్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం పేరాల పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద కొబ్బరి కాయ లు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన, బిజెపి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**1వ వార్డులో పంఛన్లు పంపిణీ**

చీరాల 1వ వార్డులో శనివారం ఎన్టీఆర్ పింఛన్ లబ్ధిదారులకు జిల్లా టిడిపి మాజీ ఎస్ టీ సెల్ ప్రెసిడెంట్ మల్లి రామ కృష్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మీ సేవ సెంటర్లో చోరీ

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెంలో శనివారం ఓ మీసేవా సెంటర్‌లో చోరీ జరిగింది. షాపు తలుపు తళాలు పగల కొట్టి 40వేల నగదును అపహరించుకుపో యినట్లుగా షాపు యాజమాని తాటూరి సాంబయ్య ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.క్లూస్ టీం నిపుణులు నిందితుడి వేలిముద్రల ను సేకరించారు.దొంగతనం దృశ్యాలు షాపులోని సీసీ కెమెరాలు రికార్డ్ చేసుకున్నారు.ఇదే ప్రాంతంలోని మరో రెండు షాపులలో దొంగతనానికి యత్నించి నిందితుడు విఫలమయ్యాడని అన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్ న్యూస్: మాల కొండలో శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నర సింహస్వామిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయిం చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవోతో ఆలయ అభివృద్ధి, భక్తుల కు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## 14న క్రిస్మస్ పాటల గ్రూప్ డాన్స్ పోటీలు

– కరపత్రాలు ఆవిష్కరణ –



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఒంగోలు కళానిలయం ఆధ్వర్యంలో క్రిస్మస్ పాటల గ్రూప్ డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సెయింట్ థెరీసా చర్చి ఆవరణంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ కార్యక్రమ బ్రోచర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఈ కార్య క్రమాన్ని క్రైస్తవయువతీ యువకులు క్రైస్తవ సంఘాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. డిసెంబర్ 14వతేదీన శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించినట్టు తెలియజేశారు ఈపోటీలలో ఆసక్తి కలి గిన క్రైస్తవ యువతీ యువకులు, క్రైస్తవ సంఘాలు చర్చి యూత్ సభ్యులు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ సిబి మైకేల్, వేలూరి శ్రీనివాసరావు, సాల్వ్యా షన్ సిస్టర్స్, స్వర్ణ హరిబాబు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: చైర్మన్



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని ప్రజలు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అధికా రులును మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చ య్య కోరారు. పురపాలక సంఘ సాధారణ సమా వేశం శనివారం జరిగింది. సమావేశం ఈ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు చైర్మన్ పిచ్చయ్య తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ మహేష్,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అశోక్‌బాబు ఫిర్యాదులో ఎలాంటి నిజం లేదు: ఎంపిపి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాకు, డాక్టర్ అశోక్ బాబు మధ్య భూ వ్యాపార లావాదేవీలు తప్పా ఎటు వంటి రాజకీయం వ్యవహారాలు లేవని, మావ్యాపార లావాదేవీలలో, బాలినేని కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని బాలినేని ప్రణిత్ రెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నట్లు ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి తెలిపారు. బాలినేని ప్రణీత రెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలోని ఎంసీఏ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో చిన్నగంజాం ఎంపిపి కోమట్ల అంకమ్మ రెడ్డి మీడియాతో మాట్లాడారు. డాక్టర్ అశోక్ బాబు బాలినేని కుటుంబం ద్వారా రాజకీయాలలో ఎదిగి వారిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయటం మంచి పద్ధతి కాదని వారి కుటుంబంపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

## డిఐపిఆర్‌ఓ గ్రేస్ లినోరా ఉద్యోగ విరమణ

– ఘన వీడ్కోలు పలికిన సమాచార శాఖ ఉద్యోగులు –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డి.ఐ.పి.ఆర్.ఓ)గా పనిచేస్తున్న కె.గ్రేస్ లినోరా శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రకాశం భవనంలోని జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నూతనంగా డి.ఐ.పి.ఆర్.ఓగా బాధ్యతలు స్వీక రించిన పి.వేణుగోపాల్‌రెడ్డి, డి.పి.ఆర్.ఓ. రమేష్, డివిజనల్ పీ.ఆర్.వో దుర్గాప్రసాద్, రిటైర్డ్ డీ.ఈ.ఐ.ఈ.రమణమూర్తి, జిల్లాలోని సమాచార శాఖకు చెందిన వివిధ కార్యాల యాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తొలిరోజే 94.08 శాతం పింఛన్లు పంపిణీ: ఎంపీడీవో



చీమకుర్తి, మేజరన్యూస్: మండలం లోని 17 సచివాలయ పరిధిలో 6062 మంది పింఛన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5701 మందికి పింఛన్లు పంపిణీ చేసి 94.08శాతం పూర్తయినట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. 17 సచి వాలయాల పరిధిలో 361 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 11 మందికి, బోదవాడలో 23 మందికి, చంద్రపాడు లో 27 మందికి, చిన్న రావిపాడు లో 16 మందికి, దేవరపాలెంలో 26 మందికి, గాడిపర్తి వారి పాలెం లో 13 మందికి, గోనుగుంటలో 27 మందికి, ఇలపావులూరులో 201మందికి, కె.విపాలెంలో 30మందికి, మంచి గులపాడులో 9మందికి, నిప్పట్ల పాడులో 28 మందికి, పి నాయుడు పాలెంలో 15 మందికి, పల్లామల్లిలో 44 మందికి, పులికొండలో 10 మందికి, ఆర్ ఎల్ పురంలో 25మందికి, రామచంద్రాపురం లో 20 మందికి, చుర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 16 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## సీఐను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ సర్పంచ్ స్వర్ణగీత

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లును మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది వెంకటే శ్వర్లు శనివారం మర్యాదపూర్వ కంగా కలిసి పుష్ప గుచ్చం అందించి సాలువ కప్పి సత్కరించారు. సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.



## పింఛన్‌దారులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎంపిడిఓ



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో ఎన్. టి. ఆర్ భరోసా పింఛన్‌లు పంపిణి చేశారు. ఒక రోజు ముందుగానే పింఛన్‌లను పంపిణి చేశారు. 7092 మందికి 3కోట్ల 70 లక్షలు రూపాయలు పంపిణి చెసినట్లు యంపిడిఓ ఆర్. జనార్దన్ తెలిపారు. ఉదయం నుండే సచివాలయం సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్‌లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం మండల టిడిపిఅధ్యక్షులు కూరపాటి శ్రీను పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన



దర్శి మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతపై శ్రీ చైతన్య విద్యార్థులుకు ఎస్.ఐ మురళీ అవగాహనా కల్పించారు. విద్యార్థులకు స్మార్ట్ లివింగ్ లో భాగంగా సేఫ్ ఇండియా కాన్సెప్ట్ తో మురళీ అవగాహనా కల్పించారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవను అలవాటు చేసుకోవాలన్నారు. ప్రమాదాలు బారిన పడకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఉండాలని కోరారు. ప్రైమరి విద్యార్థులకు నిర్వహించిన సోషల్ వీక్ కార్యక్ర మంలో భాగంగా క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. విజేతలకు బహుమతులను ఎస్.ఐ అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, అంజయ్య, అనిల్, ఖాదర్ బాషా, వీరంజనేయులు, రామచంద్ర, ప్రభావతి, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆచూకీ లభ్యం

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలం పులిపాడు గ్రామానికి చెందిన బాల గురవయ్య ఆచూకీని పోలీస్ లు కనుగొన్నరు. నవంబర్26 నా ఇంటి నుండి వెళ్ళి పోయి తన ద్వి చక్ర వాహనంను దొనకొండలో పెట్టి ట్రైన్‌లో గుంటూరు వెళ్ళాడు. అప్పటి నుండి అతని ఆచూకీ లేదు. ముండ్లమూరు పోలీసులు గుంటూరు లో ఉన్నటు గుర్తుంచి శనివారం దర్శి సి.ఐ వై. రామా రావు వద్ద హాజరు పెట్టారు. సోమవారం తహసీల్దార్ వద్ద హాజరు పెట్టి బంధువులకు అప్పచెప్పానున్నట్లు సి.ఐ తెలిపారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## అంకితభావంతో ఉపాధ్యాయులు పనిచేయాలి

## విద్యాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వ పెద్దపీట

## మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నూతన ఓపెన్ కళావేదిక ప్రారంభోత్సవంలో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యతోనే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఈ దిశగా అట్టడుగు వర్గాల పిల్లలు సైతం ఉన్నత విద్యాభ్యాసం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. శనివారం స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలో రూ.9.35 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ కళావేదికను ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, పాకెట్ మనీ డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. ఈ కాలేజిలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం పక్కనే ఉన్న హాస్టల్ భవనంపై రూ.5 కోట్లతో మరో రెండతస్థులు నిర్మిస్తామని తెలిపారు. ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దీనిని తన దత్తత కాలేజిగా భావిస్తున్నట్లు చెప్పారు. కాలేజికి అవసరమైన కంప్యూటర్లను ఇప్పటికే తాను సమకూర్చానని, న్యాక్ గుర్తింపు లభించడంలోనూ తన వంతు బాధ్యతగా నెరవేర్చానని చెప్పారు. కాలేజికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయం చేస్తానని ఆయన ప్రకటించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ రెండు కోర్సులతో 1984లో ప్రారంభమైన ఈ కాలేజిలో నేడు 5 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. కాలానుగుణంగా విద్యార్థులకు అవసరమైన కోర్సులను అందుబాటులోకి తేవడంలో పాటు ఈ కాలేజికి అవసరమైన అదనపు గదులు, ఇతర వసతులు సమకూర్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాస్కరబాబు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చిన్నా, తదితరులు పాల్గొన్నారు.






# నేడు స్వర్గీయ మాగుంట సుబ్బరామన్న వర్ధంతి

## పివీఆర్ మైదానంలో వర్ధంతి సభ, అన్నదాన ఏర్పాట్లను పరిశీలించిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు స్వర్గీయ మాగుంట సుబ్బారామిరెడ్డి 29 వర్ధంతి కార్యక్రమాలు ఒంగోలులో అభిమానులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలో స్థానిక పివీఆర్ మైదానంలో వర్ధంతి సభ, అన్నదాన ఏర్పాట్లను శనివారం సాయంత్రం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అభిమానులతో కలిసి పరిశీలించారు. వంటలు తయారీ పరిశీలించి, ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అన్నదానానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. మాగుంట వెంట కుమారులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, మాగుంట నిఖిల్ రెడ్డి, నగర కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, అభిమానులు ఉన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి: దామచర్ల జనార్దన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సాగు నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతలకు సూచించారు. శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో సాగు నీటి సంఘాల ఎన్నికలు, నోటిఫికేషన్, నిర్వహణపై కూటమి నాయకులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జనార్దన్ మాట్లాడుతూ గత అయిదేళ్ళ పాలనలో సాగు నీటి వ్యవస్థలకు సరైన కేటాయింపులు లేక నిర్వీర్యమైన సాగు నీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలు నిర్వీయమయ్యాయన్నారు. సాగు నీటి సంఘాల రద్దు అంటే రైతులు లేని వ్యవసాయం లాంటిదేనన్నారు. సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుపుతున్నామన్నారు. అందరూ కష్టపడి అన్నిచోట్లా కూటమి అభ్యర్థులు గెలవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఉమ్మడి ప్రకాశం జనసేన అధ్యక్షులు రియాజ్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# బిజినెస్ ఎక్స్‌పోలో శిద్ధా సుధీర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ ఎస్.ఎస్ కన్వెన్షన్ హాలులో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్‌పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీ కమిషనర్ యువరాజ్, ఏ.పి.ఐ.ఐ.సి.వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ అభిషిక్త్ కిషోర్, జ్యోతి గ్రానైట్ మేనేజింగ్ డైరక్టర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్ధా సుధీర్‌కుమార్, కుమార్ పంప్స్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరక్టర్ కొత్త సుబ్రమణ్యం, సిడ్బీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఛాంపియన్ ఇన్ఫ్రాటెక్ చైర్మన్ సూరపనేని సుధాకర్‌రావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరక్టర్ శేషసాయి, ఏ.పి ఎంఎస్ఎంఈ చైర్మన్ బాయన సత్యనారాయణ, కీర్తి బిల్డింగ్ సిస్టమ్ జనరల్ మేనేజర్ డి.వి.ఎల్. నరసింహం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ బి.రాజశేఖర్, కోశాధికారి ఎస్.అక్కయ్య నాయుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులకు పాల్గొన్నారు.



# జోరువానలో నేతల పర్యటన

## అగ్రహారం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జీ పనులను పరిశీలించిన మంత్రి స్వామి, మాగుంట, దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: జోరువానలో ప్రజాప్రతినిధులు నగరంలో పర్యటించారు. ఒంగోలులోని ఎల్‌సి నం. 207 అగ్రహారంలోని గేటు దగ్గర నూతనంగా నిర్మించనున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జీ పనులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్‌లు పరిశీలించారు. అక్కడ సంబంధిత అధికారులతో మాట్లాడారు. పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ పర్యటనలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు, ప్రజలు ఉన్నారు.

# నేడే యాదవ కార్తీక వనభోజనాలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: యాదవ కార్తీక వనభోజనాలకు మద్దిపాడు మండలంలోని యాదవ సోదరులంతా తరలిరావాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు యాదవ్ పిలుపునిచ్చారు. కొత్తపట్నం నల్లూరి గార్డెన్స్‌లో యాదవ కార్తీక వనభోజనం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని యాదవలంతా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. మద్దిపాడు జడ్పిటిసి మొనపాటి రామకృష్ణ, ఇనమన మెల్లూరు మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీనివాసులు, వెల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ గడ్డం రవి పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని కలెక్టర్,



సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్ కలిసి శనివారం పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి సీఎం హాజరయ్యే వేదిక వరకు కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. ఉన్నత పాఠశాల వెనుక వైపు ఉన్న సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. పర్యటనలో భాగంగా మార్గంలో ఉన్న వసతి గృహాన్ని పరిశీలించే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థినుల వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, తదితరమైనవన్ని పరిశీలించారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులు ఉండే ప్రతి గదిలో ఫ్యాన్లు, లైట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తదుపరి మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కొరకు ప్రాంగణాన్ని సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలో తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో పాఠశాలలో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో ప్రస్తుతం 919 మంది విద్యార్థులు ఉండగా వారందరి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలని సూచించారు. అలాగే డిజిటల్ ఆహ్వానం ప్రత్యేకంగా తయారు చేసి వారి ఫోన్‌లకు పంపాలన్నారు. పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా అదనపు ఎస్పీ టిపి వి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డీఈవో పురుషోత్తం, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం

- మండల ప్రత్యేక అధికారి



అద్దంకి, మేజర్‌న్యూస్ మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, సమర్థవంతమైన పరిపాలన నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పింఛన్లు పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ చేపట్టిందన్నారు. బొమ్మనంపాడు నాగులపాడు గ్రామాలలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో బి సింగయ్య పరిశీలించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు వరం అని టిడిపి నాయకులు అన్నారు. శనివారం మండలంలోని వి.బైలు గ్రామంలో టిడిపి నాయకుల అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లో టిడిపి కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఒకట వతేదీకి ముందు పింఛన్లు పంపిణీ చేసి రికార్డు సృష్టిం చిన ట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూట మి నాయ కులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని గుడిపా టిపల్లి పంచాయతీ పరిధిలోని గుడిపాటిపల్లి కాలనీలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ పర్యవేక్షణలో రోడ్లకు ఇరువైపుగా మొలిచిన ముల్లకంపను జెసిబి సహాయంతో క్లియరెన్స్ చేపించారు ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత లో భాగంగా రోడ్ల సుభ్రం చేయడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో ఎలాంటి పిచ్చి మొక్కలు మోలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని గ్రామపంచాయతీ అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, గోన ఇమ్మానియేల్, గోన సాల్మన్, తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీలో ఎస్సీ సెల్ కార్యదర్శి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎన్టీ ఆర్ భరోసా పింఛన్ల కార్యక్ర మంలో భాగంగా భట్టిప్రోలు మండలం,అద్దేపల్లి గ్రామము లో శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య దర్శి పోకూరి సురేంద్రబాబు, సచివాలయం సిబ్బంది తో కలసి లబ్ధిదారులు కు పెన్షన్ అందించారు.ఆ ప్రాంతం లో 90 శాతం పంపిణీ పూర్తయినట్లు సురేంద్రబాబు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేద ప్రజలకు వరం



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని టిడిపి నాయకులు అన్నారు. శనివారం మండలంలోని వి.బైలు గ్రామంలో టిడిపి నాయకుల అధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా ఒకటవతేదీకి ముందు పింఛన్లు పంపిణీచేసి రికార్డు సృష్టించినట్లు అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీని పండుగ వాతావరణంలా ఒక్కరోజులోనే పంపిణీ చేసిన టిడిపి కూటమి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చట్టానికి ఆటంకం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: లా అండ్ ఆర్డర్ కు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి చెరుకుపల్లి గ్రామ శివారు శ్రీ చెన్నకేశవ స్వామి నగర్లో అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంట మద్యపానం చేయడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్ప డటం, నివాస ప్రాంతాల మధ్య సమాజ, కామ చట్ట వ్యతిరేక కరే కలపాలకు, సంఘటనలకు పాల్పడితే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని ప్రజలు కూడా వెంటనే తమకు సమాచారం అందిస్తే తగిన సమ యంలో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీ లో కాలనీ నేమ్ బోర్డు తొలగించడం పట్ల ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని నిందితులను గుర్తించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమ ంలో సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పేదల ప్రభుత్వం సానికొమ్ము బ్రహ్మారెడ్డి




హనుమంతుని పాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామపంచాయతీలో శనివారం ఒక్క రోజు ముందు పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు మరియు గ్రామ సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి పాల్గొని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మన కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందిం చాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది ప్రతి ఒక్కరూ గ్రామ సచివాలయాల్లో అప్లై చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కోటపాటి శ్రీనివా సులరెడ్డి, మొనపాటి. నారాయణ గుమ్మా. నాగూర్, గాదె. వెంకట రామయ్య, రాంబాబు నరసింహులు కె బాబు గోన సౌలు తాళ్లూరి గురవయ్య దావీదు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులో ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని, ర్యాలీని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హెచ్ఈఓ ఆవులయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధి అని ఇది వైరస్ వల్ల సోకుతుందని, దీనికి నివారణ మార్గమని చికిత్స లేదని, రక్త మార్పిడి, పచ్చబొట్లు, టాటూలు ఇలాంటి వాటి ద్వారా ఎక్కువగా సంక్రమించే అవకాశం ఉంటుందని, కావున అటువంటి వాటికి దూరం గా ఉంటూ అవగాహన ద్వారా నేర్చుకున్న అంశాలను ఇతరులకు తెలియజేసి ఎయిడ్స్ రహిత సమాజానికి దోహదపడాలని తెలియజేశారు. అనంతరం ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజమే ధ్యేయంగా తమ ఫ్రెండ్స్ సంస్థ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, అలాగే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇలాంటివి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్, విశ్వరూపం, విజయ్, హెల్త్ సూపర్వైజర్ రంగయ్య, సామాజిక కార్యకర్త రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 95 శాతం పెన్షన్ పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో 95 శాతం పెన్షన్ పంపిణీ కార్యక్ర మం చేశామని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం, కొత్తనందయ పాలెం, పాతనందయపాలెం, ఎట్రావారిపాలెం, బుద్దాం, యాజలి, దమ్మన్నవారిపాలెం గ్రామాలలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు, వికలాం గు లు, వితంతువు లకు ఎంపీడీఓ శ్రీనివాసరావు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఎన్టీఆర్ భరోసా పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం వృద్ధులకు వితంతువులకు వికలాం గులకు ఒంటరి మహిళలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న సచివాలయం పరిధిలో ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది అన్నారు. వావిలేటిపాడు గ్రామంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తన కేటాయించిన పెన్షన్ దారులకు నూరు శాతం పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



## 90 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం లో శనివారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు90 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో దేవసేన కుమారి తెలిపారు. డిసెంబరు ఒకటవ తేదీ ఆదివారం కావడం వలన బ్యాంకులు సెలవు కావడంతో నవంబర్ 30న రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు అందించాలని ఆదేశాల ఇవ్వటంతో శనివారం ఉదయం వృద్ధులు, వితంతు వులు, వికలాంగులు, పలు వృత్తుల లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టి లబ్ధిదారులకు నగదు అంద చేసినట్లు ఆమె తెలిపారు. మిగతా లబ్ధిదారులకు నేడు పింఛన్లు అందించి నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని ఎంపీడీవో దేవసేన కుమారి తెలిపారు.

## ముందు రోజు పింఛన్లపై హర్షం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామాల్లో ఈరోజు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగినది. గత ప్రభుత్వం ఏ నెలలో వచ్చిన వారికి పెన్షన్ పంపిణీ చేశారు. కానీ ఈ ప్రభుత్వం వారు గత మూడు నెలల నుంచి 2 నెలల నుంచి తీసుకొని వారికి మొత్తం పంపిణీ చేశారు. దీనిపై వృద్ధులు వితంతులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రం వెలిగండ్లలో డయాల్సి స్ పేషెంట్‌కు స్థానిక వీఆర్వో శివప్రసాద్ దగ్గరుండి పంపిణీ చేశారు. అలాగే పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి పంపిణీ చేశారు.

## పింఛన్ల పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తుపాను ప్రభా వం ఉన్నప్పటికీ అధికారులతో కలసి గ్రామంలో 95 శాతం పెన్షన్ పంపిణీ చేస్తామని టీడీపీ యూనిట్ ఇంచార్జి ,సీనియర్ నాయకులు మాడా శ్రీనివాస రావు అన్నారు.కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లె చిన్న ,జనసేన గ్రామ పార్టీ ఇంచార్జి గరిగంటి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వక్తృత్వ,వ్యా సరచన పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లైంగిక, సాంక్రమిక వ్యాధులపై అవగాహన కలిగి ఉండి వాటికి లోనుకాకుండా దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ అండ్ ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా అమ్మ ఆశ్రమంలో జరుగుతున్న మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పూర్తయిన సందర్భంగా అమ్మ ఆశ్రమంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన దండవరపు రమణమ్మకు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రావుల బాపయ్య కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వ రరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షు లు ఇంటూరి ఆంజనేయులు, రావి అంకమ్మ చౌదరి, డాక్టర్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం, ఖాజా హుస్సేన్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు షేక్ హబీజున్ సభ్యులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీలో సర్పంచ్ బత్తుల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని రేగులచెలక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ సర్పంచ్, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల కృష్ణకుమారి రమణయ్య(వెంకీ) అధ్వర్యంలో పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్పంచ్ అధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## చిలుకూరుపాడు సచివాలయ కార్యాలయంలో సిబ్బందికి ఇక్కట్లు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న సచివాలయం అయితే అసలే ఇరుకు ఉండే పంచాయతీ భవనం ఈ భవనంలో సచివాలయంలో 11 శాఖలు ఈ కార్యక్రమంలో నిర్వహించడం చాలా ఇబ్బందికరంగా ఉందని సచివాలయ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి చోటుచేసుకుందని వాళ్ళు అంటున్నారు. అయితే ఇక్కడ 11 శాఖలు గాను నలుగురు మహిళలు పనిచేస్తున్నారు కనీసం అర్జీదారుడు తన అర్జీలు తీసుకుని లోపలికి వెళ్లాలంటే మరో అర్జీదారుడు బయట నిలబడాలి పరిస్థితి ఈ సచివాలయంలో చోటుచేసుకుంది అంత ఇరుకుగా ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవోను ఎంవి రమణ మూర్తిని వివరణ కోరగా నేను వచ్చింది కొత్త నాకేమీ తెలియదు అని సమాధానం ఇచ్చారు కొత్త భవనం వెళ్తారో. అదే పంచాయతీ ఇరుకు గదిలో ఇంకా కార్యకర్తలు సాగిస్తారు వేచి చూడాల్సిందే

# బీసీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన ఏ.ఓంకార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ గిద్దలూరులోని ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో పగలు వాచ్ ఉమెన్ లేకపోవడం పట్ల మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట వ్యక్తులు హాస్టల్‌లోకి చొరబడితే పరిస్థితి ఏమిటని తర్వాత వచ్చిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను జడ్జి ప్రశ్నించారు. ఆడపిల్లల హాస్టల్ చాలా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. డ్యూటీ సమయంలో వ్యక్తిగత పనుల మీద బయటకు వెళ్ళకూడదని అన్నారు. శ్రద్ధగా డ్యూటీలను చేసుకోవాలన్నారు. తనిఖీ సమయంలో హాస్టల్లో సుమారు 70 మంది విద్యార్థులు ఉన్నారు. తర్వాత పిల్లలతో మాట్లాడిన న్యాయమూర్తి వారు భవిష్యత్తులో ఏమి కావాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. గవర్నమెంట్ వారు అందిస్తున్న సహాయ సహకారములు, వసతులను సక్రమంగా వినియోగించుకొని మంచి భవిష్యత్తును ఏర్పరచుకోవాలని, అందుకు తగిన శ్రద్ధను చదువుపై చూపించాలని గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారికి దిశా నిర్దేశం చేశారు. న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తన ఎరువుల పరీక్షా విధానంలో ప్రమాణాలు పాటించాలి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎరువుల పరీక్ష విధానంలో నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. శనివారం సింగరాయకొండలోని కొండేపి నియోజకవర్గ స్థాయి విత్తన, ఎరువుల నాణ్యత పరీక్షా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత మండలం పరిధిలోని పాకల గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్ష విధానములో ఉపయోగిస్తున్న పరికరాలు, రికార్డులను స్వయంగా పరిశీలించి, తగిన సూచనలు, సలహాలు అందజేశారు. నియోజకవర్గ స్థాయి రైతులు రబి సీజన్ కు సంబంధించి మీ విత్తనాలు, ఎరువులను పరీక్షా కేంద్రంలో ఉచితంగా పరీక్షించుకొని విత్తనాలు ఎరువులు నాణ్యతను స్వయంగా తెలుసుకొని వ్యవసాయం చేయాలనీ తెలిపారు. ఈ ప్రయోగశాలలో 601 విత్తనాలు, 311 ఎరువులు మొత్తం 962 శాంపిల్స్ పరీక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఈ.నిర్మల కుమారి, ప్రయోగశాల వ్యవసాయ అధికారి ఎం.మాలాద్రి, టెక్నికల్ వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ నాయక్, మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్, కె.రమణయ్య, గ్రామ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్‌వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పింఛన్ల పంపిణీని స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి శనివారం అన్ని గ్రామ పంచాయతీల్లో స్వయంగా తానే వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఆయా సిబ్బందికి పెన్షన్ల డ్యూటీలను ఏర్పాటు చేసి ఉదయం 5 గంటల నుండి పెన్షన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రాముఖ్యంగా ఒకటో తేదీ ఆదివారంగా ఉండటంతో, ప్రభుత్వం ముందు రోజు నాడే పంపిణీ చేయాలని ఆదేశించడంతో, కలెక్టర్ ఆదేశాల ప్రకారం సిబ్బంది అందరితో ఎటువంటి సాంకేతిక సమస్యలు వచ్చిన ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరిష్కరిస్తూ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. మండలం మొత్తం మీద సుమారు 5573 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సిఉండగా 5162 మందికి పంపిణీ చేసి 93శాతం మేరా పంపిణీ చేసి సుమారు రెండు కోట్ల 24 లక్షల 33 వేల రూపాయల నగదును పెన్షన్ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.

# క్విస్ కళాశాల బస్సును అడ్డుకున్న గ్రామస్తులు





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా (26) కార్మికుడు గత నాలుగు రోజుల క్రితం చీమకుర్తి సమీపంలో క్విస్ కళాశాల బస్సు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. సదరు కార్మికుడు బాషాను మైనంపాడు గ్రామస్తులు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. తదుపరి పరిస్థితి ఇబ్బందిగా ఉండటంతో ఒంగోలు వెంకటరమణ హాస్పిటల్‌లో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మొదట ఎన్నారై హాస్పిటల్లో మంగళగిరిలో చేర్పించారు. పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో వారు గత్యంతరం లేక మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు. అక్కడ వెంటిలేటర్ ద్వారా బాషా ట్రీట్మెంట్ పొందుతున్నారు. సదరు కార్మికుడు పరిస్థితి తీవ్ర ఇబ్బందిగా మారింది. కళాశాల బస్సువల్ల గాయపడ్డ బాషాను ఆదుకోవాలని పలువురు ఈ సందర్భంగా నినాదాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. తదుపరి సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు సమాచారం తెలుసుకొని మైనంపాడు సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. ఆందోళన కారులతో ఎస్సై అజయ్ బాబు మాట్లాడారు. అనంతరం సంఘటనపై ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబుకు వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు గాను కళాశాల యాజమాన్యంతో మాట్లాడనున్నట్టు ఎస్సై అజయ్ బాబు ఆందోళనకారులకు వివరించారు. బాధిత ఆందోళనకార్లు, కళాశాల యాజమాన్యంతో చర్చించి బాధితునకు ఈ మేరకు ఆదుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్టు ఎస్సై అజయ్ బాబు వారికి తెలిపారు ఆందోళనకారులు తదుపరి వారి ఆందోళనను తాత్కాలికంగా మైనంపాడు గ్రామస్తులు విరమించారు.

## బాల మల్లేష్ మృతికి సంతాపం తెలిపిన జేబీ శ్రీధర్



బాపట్ల, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి, బికెఎంయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ మృతికి బి కే ఎం యు బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీలో పనిచేస్తున్న సమయంలో బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం లోనూ వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చురుగ్గా పనిచేసేవారని, పార్టీలో ఏ పని అప్పజెప్పిన వీర సైనికుడుగా పనిని స్వీకరించి పూర్తి చేసేవాడని తెలిపారు. బాల మల్లేష్ మరణం తెలంగాణ రాష్ట్ర సిపిఐ కి బి కే ఎం యు కు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.

## మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా సుజాత ఎన్నిక



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలుగా మారాబత్తుల సుజాతనీ ఎన్నుకోవడం జరిగిందని ఏపిఎం దేవరాజ్ తెలిపారు. అలాగే ఉపాధ్యక్షురాలుగా పులిపాటి లీల, కార్యదర్శిగా షేక్ బిబి, సహకార కార్యదర్శిగా పాలెం ధనలక్ష్మి, కోశాధికారిగా ఎస్.భాగ్యలక్ష్మి సభ్యులుగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## తిమ్మాపురంలో 15 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల మేజర్ పంచాయ తీలోని తిమ్మాపురం గ్రామంలో గల ట్యాంక్ బజార్ లో 15 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు టీడీపీ నాయకులు వల్లభనేని కాశయ్య, రామ్ శెట్టి కృష్ణ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మంజూర్, రాములు, కటికల దానం, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో హైవే సమీపంలో ఉన్న కాలభైరవ దేవస్థానం ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కోర్టు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణ పనులను త్వరగా తిన పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ కే.మన్మధరావు సూచించారు. శనివారం పట్టణంలోని మండల కాంప్లెక్స్ పరిధిలో కోర్టు పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి, కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కే.శోభారాణి, ఇన్చార్జ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భరత్ చంద్ర, సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పల్లెనిద్ర'లో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్





పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజల మధ్యకి పోలీస్ వెళ్లాలనే ఉద్దేశంతో "పల్లెనిద్ర" కార్యక్రమం నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ .పి.విఠలేశ్వర్ అన్నారు. శుక్రవారం రాత్రి పంగులూరు గ్రామంలో ఎస్సై వినోద్ బాబు ఆధ్వర్యంలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ స్థానిక ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై స్థానికంగా వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండడానికి పాటించవలసిన రోడ్డు భద్రత నియమాల గురించి, హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులకు అండగా పోలీసు శాఖ ఉంటుందన్నారు. ఎవరైనా వారిపట్ల అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధించినా, నేరాలకు పాల్పడినా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు, డయల్ 112 నవంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతాయని ప్రజలకు తెలిపారు.అడిషనల్ ఎస్పీతోపాటు అద్దంకి రూరల్ సర్కిల్ సిఐ మల్లికార్జునరావు, జే.పంగులూరు ఎస్సై వినోద్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, పంచాయతీ సెక్రెటరీ రాంబాబు, గ్రామ నాయకులు చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు, పొద రామాంజనేయులు, నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి చేసిన అగ్రకుస్తులను అరెస్టు చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దర్శి మండలం కొర్లమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పల్లె పోగు చిన్న కోటమ్మ, తన కుటుంబ సభ్యులపై రోకలిబండతో దాడి చేసి గాయపరచిన వైసిపి పార్టీ నాయకుడు పెద్దిపోతుల బ్రహ్మారెడ్డి కుమారుడు నానిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న పల్లెపోగు చిన్న కోటమ్మను నీలం నాగేంద్రరావు, దారా అంజయ్యలు పరామర్శించారు.

కులం పేరుతో దూషించి ఆటోలను కూడా రాకుండా అడ్డగించిన వైసిపి నాయకుడు బ్రహ్మారెడ్డి నానిలను వెంటనే అరెస్ట్ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

# ప్రణీత్‌రెడ్డికి యాదాల అశోక్‌బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**తాలూకా స్టేషన్‌లో ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలి**

**మీడియాతో జనసేన నాయకులు జడ బాలనాగేంద్ర యాదవ్ డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలినేని కుటుంబం ఒకరికి సహాయం, సహకారం అందించే గుణమే తప్పా, ఎవ్వరి వద్ద డబ్బులు ఆశించే మనస్తత్వం కాదని జనసేన ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రయాదవ్ అన్నారు. ప్రణీత్‌రెడ్డిపై యాదాల అశోక్ బాబు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై జడ మండిపడ్డారు. శనివారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో యాదాల అశోక్‌బాబును దుయ్యబట్టారు. నువ్వు రాజకీయంగా ఎదగడానికి బాలినేని కుటుంబం అన్న సంగతి మరిచి పోవొద్దని హితవు పలికారు. అంకమ్మ రెడ్డి నీకు మధ్య వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. ఈ వ్యాపార లావాదేవీలు పక్కన పెట్టి సంతనూతలపాడు అసెంబ్లీ టిక్కెట్ కోసం డబ్బులు ఇచ్చానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాలినేని ప్రణీత్‌రెడ్డిపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. తెలుగు దేశం పార్టీలోకి చేరేందుకు ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ బాలినేని కుటుంబాన్ని కించపరిచేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సూచించారు. వెంటనే బాలినేని ప్రణీత్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పి, తాలూకా స్టేషన్‌లో ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని జడా సూచించారు.

## పిడిఎస్‌యు మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ప్రదర్శన




కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: పిడిఎస్‌యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అర్థశతాబ్దోత్సవ సభ, ప్రకాశం-నెల్లూరు జిల్లాల పూర్వ విద్యార్థులు మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కందుకూరులో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కందుకూరులోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి డాక్టర్ కోటా రెడ్డి హాస్పిటల్ వరకు ప్రదర్శన నిర్వహిచారు. రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రాజశేఖర్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్యామ్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎం, సునీల్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా 1974లో పిడిఎస్‌యు ఏర్పడిందనీ రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో కందుకూరు, కావలి ప్రాముఖ్యత కలిగి ఉన్నదన్నారు. ప్రకాశం-నెల్లూరు జిల్లాల పూర్వ విద్యార్థులు మహాసమ్మేళనాన్ని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే జునేత్ భాషా, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్, పిడిఎస్‌యూ మాజి నాయకులు తరుణ్, అన్వేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గణిత మెటీరియల్ పంపిణీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గణిత దీప్తి పుస్తకాలను గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు చెక్క కోటేశ్వరరావు అందజేశారని ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ఉచితంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ పేద విద్యార్థుల కొరకు గణితంలో అత్యధిక మార్కులు సాధించాలని ఉద్దేశంతో గణిత ఉపాధ్యాయుడైన చక్క కోటేశ్వరరావు గణిత ఉపాధ్యాయులు తయారు చేసినటువంటి గణిత దీప్తి మెటీరియల్‌ను కొనుగోలు చేసి విద్యార్థులందరికీ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ సెక్రటరీ కె.హరిబాబు, ఉపాధ్యాయులు పి.వెంకట్రావు, ఎం.శరత్చంద్ర బాబు, కె.దేవసహాయం పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాపట్ల మహిళా సమైఖ్య ప్రారంభోత్సవం

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల నూతన మహిళా సమైక్య ప్రారంభోత్సవం పట్టణ చీలు రోడ్డు పాండురంగ స్వామి గుడి పక్కన ఏకో హౌస్ నందు నేడు ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ శామ్యూల్ జోనాథన్, బాపట్ల సివిల్ కోర్టు ముఖ్య న్యాయధికారి జి వాణి ముఖ్య అతిథులుగా విచ్చేయుదురని, బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ఉమా, గుంటూరు కమ్యూనిటీ సైన్స్ కాలేజ్ విశ్రాంత అసోసియేట్ డీన్ జి. లక్ష్మీ గౌరవ అతిథులుగా పాల్గొంటారని, సంస్కృత అంశాలు, మహిళలకు వంటలు పోటీలు, తదితర వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

## ఎస్ఆర్ఎం చైతన్యలో వన్యప్రాణులపై అవగాహన



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: ఎస్ఆర్ఎం చైతన్య స్కూల్లో జరిగిన జంగిల్ బుక్, జంతువులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డిఇఓ ఎం వెంకటజానకిరామ్, ఎంఈఓ కే సుబ్బారెడ్డి, బి అయే బాబు పాల్గొన్నారు. డిప్యూటీ డిఇఓ మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి వన్యమృగాలు. అలాంటి వన్యప్రాణులు లేనిదే మనిషికి మనుగడలేదు.ఈ అంశాన్ని పిల్లలకు తెలియజేయడం కోసం పిల్లల చేత జంతువుల వేషధారణ వేయించి వాటి యొక్క జీవన మనుగడ ఎలా ఉంటుందో చాలా చక్కగా ఒక నూతన పద్ధతిలో తెలియజేశారు. ఎంఈఓ కే సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి పిల్లలకు ప్రకృతి, అడవులు, వన్యమృగాలు వాటి మనుగడ గురించి ఎంతో ఆకర్షయంగా ఒక నూతన పద్ధతిలో భారీద్వారాన్ని జంతువుల వేషధారణ ద్వారా తెలియజేయడం నిజంగా ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు మేనేజ్మెంట్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## టి.ఆర్.ఆర్. కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవం




కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్.ఎస్.ఎస్ మరియు మహిళా సాధికార విభాగాలు సంయుక్తంగా ఎయిడ్స్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ ఒకటో తేదీన ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులలో ప్రతి సంవత్సరం అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఇప్పటికీ కూడా సైలెంట్ కిల్లర్ గా ఉందని, విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఐ. అనూష మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి మానవ శరీర వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని, తద్వారా మనిషి ఎయిడ్స్ వ్యాధితో పోరాడలేక ప్రాణాలు కోల్పోతాడని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరూ ర్యాలీగా తరలి వెళ్లి, పుర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, మహిళా సాధికార విభాగం అధ్యక్షురాలు షేక్ షానాజ్‌బేగం, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే పింఛన్లు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముందుగానే చెప్పిన మాట ప్రకారం డిసెంబర్ నెల1వ తేదీ ఆదివారం కావడంతో నవంబర్ 30న శనివారం అవ్వా తాతలకు సచివాలయం సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులతో పెన్షన్ పంపిణి చేయించారు. ఈ క్రమంలోనే పుల్లలచెరువు మండలంలో తెల్లవారక పొద్దుపొద్దున్నే పాలవాడు, పేపర్‌వాడికంటే ముందే ప్రభుత్వా సిబ్బంది అవ్వా తాతల వద్దకు చేరుకుని ఫెన్షన్ అంద జేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణి చేసినందుకు చాల ఆనం దంగా ఉందని పింఛన్‌దారులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఇనుప గేటు పడి బాలుడి మృతి

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు పోలీసు వారి సమాచారం మేరకు గ్రోత్ సెంటర్లో గల చంద్రలేఖ ఎక్స్పోర్ట్ ఫ్యాక్టరీ మెయిన్ గేట్ వద్ద సదరు ఫ్యాక్టరీలో పనిచేసే వాచ్ మెన్ యొక్క కొడుకు మరియు కూతురుకు సంబంధించిన నలుగురు పిల్లలు గేటు వద్ద ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు గేటు పడుట వలన రాయపాటి సూర్య అనే నాలుగు సంవత్సరముల చిన్న అబ్బాయి గేటు కింద పడి చనిపోయాడు. చనిపోయిన సమయంలో వాళ్ల తల్లి కూడా పక్కనే కూర్చుని ఉన్నది ఇదే విషయమై చనిపోయిన అబ్బాయి తండ్రి అయిన రాయపాటి ప్రవీణ్, జగనన్న కాలనీ, తిమ్మన పాలెం విలేజ్, కోరిసిపాడు మండలం, అను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.